సీరియల్ — పి. వి. కృష్ణమూర్తి

(క్రిందటి సంచిక తరువాయి)

వింధులతో, విసోద కాలక్షేపాలతో ఆ రుద్యాన్నం గడిచిపోయింది. ఈ కార్యక్రమాలేవీ లేకుండా చంద్రగుప్తుడు తనకు కాస్త విముక్తి కలగగానే వెళ్ళి తన శిబిరంలో ఏకాంతంగా కూర్చున్నాడు.

విశ్రాంతి తీసుకొనే ఉద్దేశంతో శయనం మీద పళ్ళు వాలేసరికి అతనికి తెలియకుండానే కళ్ళు కూరుకు పోయినవి. శరీరమూ, మనస్సూ కూడా బాగా అలసిపోయి ఉండటం చేత మైమరచి చాలాసేపు నిద్రపోయాడు.

చంద్రగుప్తుడు నుల్లీ కళ్ళు తెరిచేసరికి అంతటా దివిటీలు వెలుగుతున్నవి. అతని మెలకువకోసం ఎదురు చూస్తూ ఉన్న పరిజనం అతడు కళ్ళు తెరవగానే పానీయాలూ, మధుర ఫలాలూ, ఉపహారాలూ మొదలైనవి అతని ఎదట తెచ్చి పెట్టారు.

అతనికి దేనిమీదా మనసు లేదు. తన కనీసే పద్దని ఆ పదార్థాల వన్నిటిని అవతలకు తీసుకు వెళ్ళమన్నాడు. అక్కడే నిలబడ్డ ప్రధాన సేనానిని — "అక్కడి నుండి నీవు ప్రయాణం ఎప్పుడు?" అని అడిగాడు.

"రేపు ఉషఃకాలంలో నువ్వు మీ ఘడియలు వెళ్ళే లోపల" అన్నాడు అతడు.

"సరే, ఇంక నీవు వెళ్ళు."

"మిమ్మల్ని అనుసరించి ఉండవలసిందని ఆజ్ఞ."

"నా కెవరి అవసరమూ లేదు."

"మా కేద్దా నా అవసరం వస్తుంది ..."

"నా కిప్పు డేమీ అవసరం లేదు. నే నిలా నడిచీరానికి వాహ్యాళి వెళ్ళి వస్తాను. నా కొరకు ఎవరినీ ఎదురు రావద్దని చెప్పు."

"చిత్తం, ప్రభూ!"

"నేను ప్రభువును కాను."

"చిత్తం."

ఆ సేవకుడు ఇంకేమీ మాట్లాడలేదు. చంద్రగుప్తుడు తన శిబిరం విడిచి భవతికి వచ్చాడు.

రాత్రి కాస్త ప్రొద్దుపోయిన కాస్త వరయా, గంగా సంగమం దగ్గరే గడిపాడు చంద్రగుప్తుడు.

ఆహారీ శీతలాతో, వున్న పొరభాలతో ఎంతో పరవశం కలిగించే నీల్ల తెమ్మెరలు చంద్రగుప్తుని శరీరాన్ని స్పర్శించి స్పృశిస్తున్నాయి.

గత రాత్రి ఇదే చోట తనకూ, కాండిల్యమునికీ, అనంతరం శిఖరస్వామికీ మధ్య జరిగిన సంభాషణ అంతా అతని మనస్సులో తిరుగుతూంది.

ఈ రాజకీయ గుంజాటనలో ఇద్దరు మహా వ్యక్తుల ఎదట తన ఆంతర్యమే బయటపడి తనను దోషిగా నిలబెడుతున్నది.

ఇంక ఆ చోట కూర్చో బుద్ధి కాలేదు. లేచి నెమ్మదిగా శిబిరాల వైపు నడక సాగించాడు.

మొదట అవ్యక్తంగా వినిపిస్తూ వచ్చిన వీణానాదం తాను శిబిరాల సమీపానికి వచ్చేసరికి స్పష్టంగా వినబడ్డం మొదలైంది.

తాను తానుగుప్తుని శిబిరాన్ని సమీపించగానే వీణాధ్వనీ, దానిని అనుసరించి కలకంఠ ధ్వనీ అపాత మధురంగా అతని హృదయాన్ని పరవశం కలిగించినవి.

అది ధ్రువదేవి కంఠస్వరమే. ఆమె మాటల మధురిమకూ, పాట తియ్యదనానికీ రవ్వంతయినా భేదం లేదు.

ఆ గీతం కూడా తన అంతరంగాన్ని కుదిపివేసేదిగానే ఉన్నది. అప్పటికి ఆ గీతం అవరోహణ స్థాయిలో పడ్డదేనో ఉన్నది.

"ఒక రాగానికి ప్రతియొక వీణ
మరియొక తానము పలుక నేర్చునా —
మనుత లొకరిపై మలచిన హృదయము
మరియొక మనసు పలువ నేర్చునా" "ఒక"

ఎంత పూర్తి, అలుపు నిశ్శబ్దం ఆవరించినా అది, అతని హృదయంతో ప్రతిధ్వనిస్తూనే ఉన్నది.

తను వ్యాదియాన్ని పట్టి ఏ రాగాన్ని అతని పాటనే వలచు పాడిందో? అతడు ఆలోచిస్తూ తన శిబిరంలో ప్రవేశించాడు. పరిజనం కోలాహలాలు సంపిద్దం చేసి అతని రాకకోసం ఎదురుచూస్తూ ఉన్నారు.

"ఇప్పుడే తీరుగు వెళ్ళండి. మీ పూట భోజనం చేద్దాం." అన్నాడు చంద్రగుప్తుడు.

"పాటయా? ఏజైనా ప్రతిభనా?" పిరా ధ్వని వంటి పలికిన్నది.

చంద్రగుప్తుడు తలెత్తి ఎడి తిరిగి చూచాడు. శిబిర ద్వారం వద్ద ధ్రువదేవి నిలబడి ఉన్నది. అంత వచ్చి కట్టు అమె కెట్లా తెలుసుంది? ఆ పరిజనే అడిగాడు.

"అదేం ఆశ్చర్య, ఎవరికీ! ఇతనుంది ఏరికం ఉంగా ఇంచుమాత్రం తెలియవరదనా? నీకోసం ఎదురు చూచి సంగతి మేమిపోతాడూ. వాళ్ళకేమి చెప్పాలి. ఇతనేనా? దేనికైనా మీతం ఉండాలి. అది ఎలే, భోజనం అక్కర లేకపోయిడానికి కారణం?"

"ఆకలి తీరాలి."

"ఏంటుంటో? నువేం నాగం ఎప్పుడెప్పుగు చూడ్డానా అన్న తిహాతరా వాలోలు!" కిలకిల నవ్వుతూ అన్నది.

"అలవాటే జేసా లేదు"-అన్నాడు. ఈ పికారు వంతా నీవు చూసే అని చెప్పాలనుకుని ఊరుకుండిపోయాడు.

"అలవాటే దేనికీ లేకపోతే అక్కణంగా భోజనం చేయి. ఉదయాన వెళ్ళికొడుకువుగా శుభకార్యం చేసుకుని యాత్రి పరిగడుపున నిద్రపోకూడదు."

"నాకు తినాలని లేదు. అంతే" అన్నాడు విసుకోపంతో.

"అప్పుడు కుబపంతంగా తినిపించవలసి వస్తుంది."

ధ్రువదేవి అంత పని చేసినా చేయగలదు. ఆశ్చర్య పడవలసినది లేదు. ఇంక విధిలేనట్లు "మీ ఇష్టం" అన్నాడు చంద్రగుప్తుడు.

"తినిపించమంటూనా ఏమిటి?" అన్నది నవ్వుతూనే.

"నేనే తినగలను."

"అలా బుద్ధిగా ఉంటే ముచ్చటగా ఉంటుంది. నీకు కావలసినది నా చేతులతో ఎడ్డిస్తాను. కడుపు నిండా తిని, కంటి నిండా నిద్రపో."

ధ్రువదేవి సేవకులను పక్కకు తప్పించి, స్వయంగా ఎడ్డిపకు ఉపక్రమించింది.

చంద్రగుప్తుడు మౌనంగా తింటున్నాడు. ధ్రువదేవి ముందు ఏంగా ఉన్నా కష్టమే — ఏదో బిస్తున్నది. దేవుడు తనను అగ్ని పరీక్షలో పెట్టాడు. తను తట్టుకోలేక పోతున్నాడు.

"ఇంతకుముందు నీ పాట విన్నాను" అన్నాడు ఏదో మాట్లాడాలన్న ఉద్దేశంతో.

"ఎలా ఉంది? నచ్చిందా?"

జరిగిన కథ ★

మగధ సామ్రాజ్యాధిపతి సముద్రగుప్తుడు. యువరాజు రామగుప్తుడు రెండవ కుమారుడు చంద్రగుప్తుడు సముద్రగుప్తుడు మృతి చెంది ఇంకా నలభైరోజులయినా కాలేదు— కౌముది మహోత్సవం యథాప్రకారం జరపమని రామగుప్తుని ఆదేశం రామగుప్తుని ధర్మపత్ని, ఖాని సామ్రాజ్ఞి ధ్రువదేవిని మాస్తూ చంద్రగుప్తుడు గతం నెమరువేసు కొంటున్నాడు...గురువులు కులగురువు కాండిల్యమహామునివద్ద శుశ్రూష చేస్తున్న కాలంలో సామంత రాజనందన ధ్రువదేవి ఆశ్రమానికి వచ్చి, మహాముని ఆశీస్సులందుకొన్నది. చంద్రగుప్తుని మనసు దోచుకొని వెళ్ళింది. చంద్రగుప్తుని విద్యాభ్యాసం పూర్తి అయింది రాజకీయ కారణాల మూలంగా ధ్రువదేవి రామగుప్తుని భార్య అయింది నాగవంశ రాజు గణపతి నాగేంద్రుని కుమార్తె కుబేరనాగతో చంద్రగుప్తుని వివాహం నిశ్చయించాడు సముద్ర గుప్తుడు కాండిల్య మహాముని, శిఖరస్వామి కూడా చంద్రగుప్తుని చిత్తశుద్ధి గుర్తించారు; అనునయించారు రాజ్యక్షేమం కోసం ధ్రువదేవిని మరచిపొమ్మని హితవు చెప్పారు. వివాహానికి కుమారుని తీసుకొని వెళ్ళడానికి సముద్రగుప్తుడు పరివారంతో వచ్చాడు. పెండ్లి కాకుకును చేయడం మొదలుకొని కార్యక్రమాలాలన్నీ ధ్రువదేవి స్వయంగా నిర్వహిస్తున్నది. ఇది చంద్రగుప్తునికి మరింత బాధాకరంగా పరిణమించింది.

★

"మీకు సంగీతంలో మంచి ప్రవేశం ఉన్నట్టు ఉంది."

ధ్రువదేవి పకాలున నవ్వింది.

"ఎందుకు నవ్వుతున్నారు?"

"నీ అమాయకత్వానికి. మీ ఇంట్లో ఆడవడుచులు లేరు కాబట్టి నీకు తెలియకే దగుకుంటాను. రాజకన్యలు అన్ని కళలలోనూ ఆరితేరి ఉండాలి. అటూ పాటలతోబాటు అవసరం వస్తే కదనరంగంలోకి ఉరికడానికి కత్తిసాముకూడా నేర్చి ఉండాలి."

"మీకు కత్తిసాము కూడా వచ్చునా?"

"పరీక్ష చేస్తావా?"

చంద్రగుప్తుడు నవ్వకుండా ఉండలేకపోయాడు.

"నవ్వేందుకు? ఆడదానితో యుద్ధం చేయడమా అనా?" అన్నది.

చంద్రగుప్తుడు ఏమీ మాట్లాడలేదు.

"మరిదీ, విష్ణు గురించి నా నవనులో మాట చెప్పమంటానా?"

ఏం చెబుతుందో? చంద్రగుప్తుడు ఆత్రతతో ఆమె ముఖం వైపు చూశాడు.

"నీ పొరుషాన్ని ఎగతాళి చేయడం లేదుగాని, నీ ముఖంలో కొన్ని ఆడపిల్ల లక్షణాలు ఉన్నాయి. వీరు స్త్రీవేషం వేస్తే ముచ్చటగా ఉంటుంది" అంటూ పకపక నవ్వింది.

చంద్రగుప్తుని ముఖం రోషంతో ఎర్రబడింది.

"పరిహాసాలకూ హద్దు ఉండాలి" అన్నాడు.

"మన మధ్య అక్కరలేదు. మనం పడినా మరుదులం."

ఇంక ఆమెతో వాదన లాభం లే దనిపించింది.

"నా భోజనం పూర్తయింది" అన్నాడు.

"నీ వింతో బ్రహ్మచారివి. తాంబూలం ఏమా లైలు వచ్చి అలవాటు చేస్తుంది. ఇంక బుద్ధిగా పడుకుని నిద్రపో. రేపువలే ప్రయాణం కావాలి" అంటూ వెళ్ళిపోయింది ఆమె.

పరిజనం అక్కడి వస్తువులన్నీ తీసి పరిశుభ్రం చేసి వెళ్ళిపోయారు. అతడు ఒంటరిగా మిగిలిపోయాడు.

ఇది నిజంగా తనకు అగ్ని పరీక్షే.

ధ్రువదేవి మరెవరినో బలవంతాన వివాహం చేసుకొని ఉన్నా, తన కింత బాధ ఉండి ఉండదేమో? తా వామెను మరిచిపోయి ఉండేవాడేమో, ఆమెకు వెళ్ళకు పోయిన సంగతి చెబుతు.

ఇప్పు డామె సౌందర్యమూ, వ్యక్తిత్వమూ తనలో వాంఛను రెచ్చగొట్టి తనను ఉన్మాద స్థితికి తీసుకు వెళ్ళేట్టు ఉన్నవి.

పరదారలు, అందులో భ్రాతృ పత్నిని కామించడం, కాంక్షించడం — నిజమే, అది మహా పాతకమే.

కాని ... కాని, తాను ధ్రువదేవిని తొలిసారిగా చూచినప్పుడు ఆమె ఎవరి 'సొత్తూ' కాదు.

ఆమె ముగ్ధమోహన రూపం తన మనః ఫలకం మీద ముద్రవేసినప్పుడు ఆమె అన్యభ్రాతృపత్ని.

ఆ నాటి ధ్రువదేవియే తన మనసు నిండా నిండి ఉన్నది. ఇప్పు డామె భ్రాతృపత్నిగా, పూజనీయగా తన ఎదట నిలబడినా, మనస్సు తన స్థితిని మరిచిపోలేక పోతున్నది. ఆమెను పొందాలన్న ఆకాంక్ష తనలో మరింత తీవ్ర మౌతున్నది.

కాని, తా నామెను స్పృశించలేదు. అనుభవించలేదు. తను ఇంతటి మనఃక్లేశంతో ఆమెకు తెలియదు.

తన కాంక్ష అదుపులోకి రావడం లేదు. ధ్రువదేవి సన్నిహితత్వం ఇదే విధంగా కొనసాగితే, తన వాంఛ బలీయమై విభ్రాంతినీ, విశ్వరూపం దాల్చి, తనచేత ఏ అత్యాచారం చేయిస్తుందో ఊహించడం కష్టం. ఒక దుష్కార్యానికి దుష్ప్రేరణ తప్పదు.

కాని, సరళ తుల్యమైన తన దుర్భర మనః క్లేశాన్ని అనునిత్యమూ అనుభవిస్తూ ఆమె సాన్నిధ్యంలో ఇంక ఉండలేడు.

అందుకు ఒకటే పరిష్కారమార్గం—తాను పాటలీపుత్రంలో ఉండకపోవడమే.

అవు, తాను రాజ ప్రతినిధిగా నియుక్తుడై మరెక్కడా నగరంలో ఉంటాడు. అంతే.

అతనికి కుబేరనాగ గుర్తుకు వచ్చింది.

ఆమె తనకు కాలోతున్న ధర్మపత్ని. ఆమెకు తన మీద ఎలాంటి అభిప్రాయం ఉన్నదో?

తనకు మనుగడ సామ్రాజ్య సింహాసనార్హత లేదని తెలిసికూడా తనను పరిణయమాడడానికి ఎట్లా వప్పుతించిందో! బహుశా తలిదండ్రుల ఒత్తిడి కావచ్చు.

ఆమెకు మనసు లేకపోయినా, తనతో దైవాధీన జీవితం గడపాలి.

ఇవి రాజకీయ పరిణామాలు. మనస్సులకూ, మనువులకూ పొత్తు ఉండ వనవరం లేదు. రాజకీయ ఎల్లల అంతాలు సరిగ్గా ఉంటే చాలు.

చంద్రగుప్తుడు ఆలోచిస్తూ అటూ, ఇటూ తిరుగుతున్నాడు.

అప్పటికే రాత్రి చాలా ప్రొద్దుపోయింది.

శిబిరంలో దివిటీ భగభగ మండుతున్నది, అతనొప్పుదయంలాగే.

ఈ దివిటీ వెలగడం చూచి ధ్రువదేవి మళ్ళీ శిబిరంలోకి వచ్చినా ఆశ్చర్యపడ వక్కరలేదు "ఏం మరిదీ, ఇంకా నిద్రపోలేదా? జోల పాడనా?" అంటూ.

ఈ వేళలో ఆమె రాకను తాను భరించగలడా?

"ఎ వరక్కడ?" అన్నాడు.

తక్షణం ఒక సేవకుడు లోపలికి వచ్చాడు.

"ఈ దివిటీని తీసివేయి" అన్నాడు.

సేవకుడు "చిత్తం" అంటూ ఆ దివిటీని అవతలకు తీసుకు వెళ్ళి ఆరివేశాడు.

శిబిరం అంతా అంధకారం ఆవరించింది.

చంద్రగుప్తుడు శయనం మీద మేను వాల్చి, చీకట్లను చూస్తూ పడుకున్నాడు.

(సశేషం)



కర్మఫలం

—ఎమ్. హెచ్. వి. సుబ్బారావు

ఈ విశాల ప్రపంచంలో విశాల ప్రపంచం నిజానికి ఏమంత విశాలమైనదేమీ కాదు. ఆ ప్రపంచం నిర్వర్తవ్యం అనే కున్న ఒక్కగా నొక్క మనవరాలి తల్లీ, కాదంటే చిన్నతనాన్నే ఊళ్ళుట్టుకు పారిపోయి ఉన్నాడో, ఊడాడోకూడా తెలియని ఓ అన్నా— అంతే.

విశాల తండ్రి పరలోకానికి పోతూ, ఆ ఇంట్లో ఉన్న ఒక్కగా నొక్క విలువైన వస్తువూ—మంగళసూత్రం—పట్టు కెళ్ళాడు. ఇక విశాల తల్లి రమణమ్మకి మిగిలిందల్లా పుట్టింటి తరపున ఆమె తెచ్చుకున్న రెక్కలూ, అత్తింటి తరపున భర్త ప్రసాదించిన ఆరు నెలల కడుపూనూ. ఆ కడుపు చేతో పట్టుకుని, ఆ రెక్కల్ని అరగ దీసి విశాలని పదహారేళ్ళ తన్ని చేసింది రమణమ్మ.

'రమణమ్మ మొండిది.'

'రమణమ్మకి అత కాస్త. చేసే పని కొంచెం. దండుకునేది ఎక్కువ.'

'రమణమ్మకి గట్టి పిండం. జతక నేర్చింది.'— ఇవన్నీ రమణమ్మని గూర్చి ఊరి ఇల్లాళ్ళ అభిప్రాయాలు. అయితే ఇవేమీ చిన్న పనికీ, పెద్ద పనికీ రమణమ్మనే పిలిచి గొడ్డు చాకిరీ చేయించుకోవడానికీ అడ్డు వచ్చేవి కావు.

ఆ ఇల్లూ, ఈ ఇల్లు అని లేకుండా రమణమ్మ అందరి ఇళ్ళలోనూ పిండి రుబ్బింది. తంటలు చేసింది. పండుగకీ, పబ్బానికీ పిలిచినా, పిలవక పోయినా పోజరయింది. ఎవరింట్లో పని చేస్తే వారి పట్టం గడిపి, తన పొట్ట గడుపుకునేది.

విశాల రమణమ్మతో చిన్నతనం నుంచీ నీళ్ళు మోసింది కాని, నిండలు మొయ్యలేదు. ఒప్పడాలు ఒత్తింది కాని, అడుగులకు మడుగులు ఒత్తలేదు.

రమణమ్మ విశాలని గూర్చి ఆలోచించి నప్పుడల్లా బరువుగా నిట్టూర్చేది. తన గరిక కొయ్య. ప్రవాహానికి తల వంచితే తట్టుకుని నిలబడ గలదు. కాని, విశాల గరిక పూవు కాదు. చిటారు కొమ్మన గర్వంతో నిక్కి చూసే తురాయి పూవు. ఏ ప్రవాహమో మూల కుట్టంగా పెకలించి పారేస్తే?

నిజానికి రమణమ్మ భయానికి ఆ ఊరికి సంబంధించి నంతవరకూ చెప్పుకో తగిన ఆధారా లేమీలేవు. ఆ ఊళ్ళో ఇంటిల్లి పాదికీ—పెట్టు పోతలు వచ్చినప్పుడు తప్ప—మిగతా వేళల్లో రమణమ్మ అంటే ఆత్మీయతతోకూడిన గౌరవభావం ఉంది. రమణమ్మ భర్త ఆ ఊళ్ళోనే పుట్టి ఆ ఊళ్ళోనే పెరిగాడు. అతను పోయాక రమణమ్మకి పడ్డ కష్టాలూ ఆ ఊరి వారికి కొత్త కావు. ఇక ఇంటింటికీ పిలకీగా తిరుగుతూ, అందరి పనులూ చేసి పెట్టే విశాలని ఆ ఊరికే ఆడపడుచుగా చూసేవారు. ఆఖరికి ఆ ఊరి కుర్రకారుకూడా విశాల అందం లోపల ఎలాటి ఊటుళ్ళి రేకెత్తించినా, పైకి మాత్రం విశాల కనిపించగానే గౌరవంగా తప్పుకుని వెళ్ళిపోయేవాళ్ళు.

అయితే, రమణమ్మకి జీవితంలో ఎదురైన అనుభవా లేమీ ప్రపంచం మీద అంత నమ్మకాన్ని పెంచేవి కావు. అందుకే ఆనిక నిత్య శంకితురాలు. ఈ నోటి దురుసు అల్లరి పిల్ల తనని తాను ఏ సుడిగుండాల్లోకి తోడుకుంటుందో?

"మనం పేదవాళ్ళం, తల్లీ! కొంచెం జాగ్రత్తగా ఉండాలి" అని మందలించేది రమణమ్మ.

విశాలకి చిరాకెత్తు కొచ్చేది. పేదవాళ్ళం అయితే? తమ కెవరూ ధర్మంగా ఏమీ ఇవ్వడం లేదుగా? ఇంత ఉదయం భయంగా మళ్ళీ పిల్ల ఇళ్ళలోనే ఎందుకు పనిచేయాలో?! ఆ మాటే అన్నది తల్లితో : మాటు.

"ఛ! ఛ! ఏం బుద్ధుకమ్మా ఇది! అన్నమాటం పేదవాళ్ళం, పేదవాళ్ళం అని నంగి నంగి సలాములు పెడుతూ ఈ పనులు చేయక పోతేనేం? ఎక్కడైనా పోయిగా కూలీ నాలీ తేసుకుని బతకకూడదూ? !"

"ఏచ్చిపుల్లీ! ఇప్పుడు నువ్వు చేస్తూన్నది అదికాక ఏమిటమ్మా?"

"అది కాదమ్మా! పొలాల్లో పనులు చేసో, రాళ్ళు కొట్టో. . .ఈ వాకిలీ ఇంటీ తోటు చేస్తే బతకకేమా?"

"అక్కడ మాత్రం పనులు ఉండవా, తల్లీ? ప్రపంచంలో రెండే కులా లున్నాయమ్మా. డబ్బున్న వాళ్ళూ, అది లేని వాళ్ళూ. డబ్బున్న వాళ్ళు ఎన్ని దుర్మార్గాలు చేసినా తెలుస్తుంది. వాళ్ళతో మనం దెగ్గుకు రాగలగడం అనేది జరిగితే అది ఒక్క మంచి తనం తోటే నమ్మా" అన్నది రమణమ్మ.

తల్లి వాదం విశాలకి పరిగ్గా అర్థం అయేది కాదు. దుర్మార్గులను మంచితనంతో ఎలా జయించగలరు? దుర్మార్గులని దుర్మార్గంతోనే జయించాలి.

అయినా, అసలు ధనవంతు లంతా దుర్మార్గు అన్న వాదంతో విశాల ఏకీభవించదు. తన తల్లి ఉత్తి అమాయకురాలు. తను పని చేసే ఇళ్ళ వాళ్ళందరూ గొప్ప ధనవంతులనీ, అందుచేత వాళ్ళు ఏం చేసినా చెల్లుతుందనీ, మనక వాళ్ళకి అణిగి ఉండాలనీ అనుకుంటూంది.

పేళ్ళు ధనవంతులూ కాదు; ధనవంతులంతా దుర్మార్గులూ కాదు.

పేళ్ళు ధనవంతులా? పేళ్ళలో ఎవరికైనా వెలాఖరిలో చేబదుళ్ళు తెచ్చుకుంటా గడుస్తుందా? ఏ పెళ్ళో, పేరంటమో తల పెడితే...ఓహ్! అప్పుల కోసం ఎక్కో గడపా, దిగో గడపనూ. పేళ్ళు ధనవంతులు? పేళ్ళలో ఒక్కరి కయినా కారుందా? కారు దాకా ఎందుకు? ఫ్రిజ్ ఉందా? రేడియోగ్రామ్ ఉందా? వాషింగ్ మెషిన్, మిక్సచ్. . . ఏం ఉన్నాయని?

విశాలకి ఈ పై యంత్రాలే కాక ఇంకా చాలా తెలుసు. డబ్బున్న వాళ్ళు అనిపించుకో గలిగే అర్హత కలవాళ్ళు ఎలా ఉండాలో ఆ పిల్లకి క్షుణ్ణంగా తెలుసు. పెద్ద బంగళా, ఇంటి ముం దో గూర్కా, విశ్వసప్రాత్రులైన వౌకర్లూ, దయతో ఎలిచి పోయే స్వభావమూ, ధనాని కతీతమైన మమతలూ, హృదయాల్లో ఎనలేనితనమూ, ఉర్జా, హుందాతనమూ— అసలు అన్నీ ఉన్న విస్తళ్ళ లాగే వాళ్ళు చాలా ఉదారంగా ఉంటారు. డబ్బు కోసం అడుగడుక్కీ కక్కుర్తి పడరు. వాళ్ళ కళ్ళకి బీదరికం ఓ అపరాధంలా కనిపించదు.

ఎంతమంది కలవాళ్ళు అప్పులుకు బీదవాళ్ళని ప్రేమించడం లేదు?

అనిల్ ఏం చేశాడు? ఎవర్నీ లెక్క చెయ్యకుండా మజాతని పెళ్ళి చేసుకోలేదూ? ఆశోక్ మాత్రం? కన్నతల్లిలా చూచుకున్న పదిమందిగారి ఆత్మీయత నైనా కన్నీళ్ళతో వదులు కున్నాడు కాని, అరవిందని కాదన్నాడా? విష్ణుల్ని పాపం అతని మేనకోడలు లావణ్య నిజానికి ఎంత మనమ్మార్థిగా ప్రేమించింది! విష్ణుల్ డబ్బున్న లావణ్యని పెళ్ళి చేసుకుంటే అతని తోవే ప్రాణాలన్నీ నిలుపుకున్న బీదపిల్ల లక్ష్మి గతి ఏం కావాలి? అతను లక్ష్మి ని పెళ్ళి చేసుకుని పవిత్రమైన ప్రేమకి విజయం చేకూర్చి పెడతాడా, లావణ్యని చేసుకుని డబ్బుకు దాసోహం అంటాడో ఈ వారం తేలిపోతుంది. . .

విశాల ఆలోచనల్లో ఉండగానే రమణమ్మ పనికి వెళ్ళిపోయింది. విష్ణుల్ విశ్రమయం ఏమిటో తెలుసుకోవడానికి విశాల హెడ్మాష్టరుగారి ఇంటికి వెళ్ళింది.

విశాల వెళ్ళేసరికి రమణమ్మ హెడ్మాష్టరుగారి ఇంట్లో పడేయాలు పెడుతూంది. హెడ్మాష్టరుగారి భార్య పక్కనే కూర్చుని కబుర్లు చెబుతూంది.

"ఏమమ్మా, రమణమ్మా! ఈ మధ్య కొత్తగా మా స్కూల్లోకి రైటర్‌గా వచ్చాడు చూడు కుర్రాడు. పాపం వెనకా, ముందూ ఎవరూ లేరట. మీ తాళీ. మన విశాలకి అడగ మన్నావా మీ అన్నయ్యగార్ని?" అంటూంది ఆవిడ.

"పిచ్చిదమ్మా. అంతా మీ దయ. మీకు తెలియనిది ఏముంది చెప్పండి. ఏదో దానికి ఆ మూడు ముళ్ళూ మీ చేతులతోనే వేయించేస్తిరా-ఇక వా ఒక్క పొట్ట? తన్నా వెళ్ళిపోతుంది, తీసక పోయినా వెళ్ళిపోతుంది" అంటూంది రమణమ్మ కొక్కంగా.

విశాల ఇదేమీ వినలేదు. పరుగు పరుగున వచ్చి, "పిన్నిగారూ! పిన్నిగారూ! అతను బీద పిల్లని చేసుకోవడానికి ఒప్పుకుంటాడా?" అంది.

హెడ్మాష్టరుగారి భార్య ఒక్క క్షణం కొయ్యబారి పోయింది. తరవాత మొగం వెగటుగా పెట్టుకుని, "వాళు తెలియదమ్మా! వెళ్ళి మీ మాస్టార్ని అడుగు" అంది. రమణమ్మ మొహం తెల్లగా పాలిపోయింది.

విశాల నిముగ్గా—"అబ్బ! అసలు మాస్టారు ఈ గొడవలు పట్టించుకోరు, పిన్నిగారూ! మీరే చెప్పండి. అతను తన పేనకోడల్ని చేసుకోడా?" అని అడిగింది.

ఈ సారి హెడ్మాష్టరుగారి భార్య మొహంలో కొంచెం ఉత్సుకత తొంగి చూచింది. "పేనకోడలా! అలాంటి వాళ్ళెవరూ ఉన్నట్లు మీ మాస్టారు చెప్పలేదే? !"

విశాల నెత్తి బాదుకుంటూ, "మాస్టారికేం గుర్తుంటుంది, పిన్నిగారూ! విష్ణుల్‌కి లావణ్య అనే పేనకోడలు లేదూ?" అంది.

"ఎవ్వాలా? ! అత నెవరూ? ఈ కుర్రాడి పేరు ఆంజనేయులు."

"అయ్యో! అర్మ! మీతో నా కెందుకు కాని, నిన్న వచ్చిన పిక్చే పడెయ్యండి. నేనే వెళ్ళి చదువుకుంటాను" అంటూనే టేబుల్ మీదున్న పిక్చే తీసుకుని వెళ్ళిపోయింది విశాల.

రమణమ్మ జీవం లేని చూపులతో—"అమ్మాలు మాట్లాడిన మాటలు ఒక్కటీ నా కర్థం కాలేదమ్మా. ఎవరు కలా మాట్లాడుతూంది? ఏమైనా. . ." అంటూ మధ్యలో ఆపేసింది.

"ఆ! ఏమీలేదు! ఇప్పుడు విశాల చెప్పిన దంతా పత్రికలో సీరియల్ గురించి. నాకూ ఇప్పుడే బోధ పడింది. అబో మా తోకం. . .ఎప్పు డేం చేసి, మరెం జరిగి పోట కొకు. మీ అన్నయ్యగారితో చెప్పి ఈ సంబంధం చేసి పెట్టు. చేయిస్తావా?" అంటూ ఉబయ పిస్తుంది హెడ్మాష్టరుగారి భార్య.

* * *

ఏ లేదు వేళల్లో ఆంటే గారికి బూరె లూరి లేదో పంపినా దొరకని వేళల్లో—అమ్మాయిలు రమణమ్మకి నచ్చేవి. విశాల గురించి మాట్లాడుకుంటూ ఉండేవారు. కొన్ని సార్లు వాళ్ళు మాట్లాడుకునే విషయాలు విశాల చెవిని బద్దలు పగిలేవి. విశాల అదృష్టమో దురదృష్టమో కాని ఆ పిల్ల విన్నప్పుడల్లా వాళ్ళు విశాల అందాన్ని గొప్పగా మెచ్చుకుంటూ ఉండడమే కూడా వచ్చేసింది. 'మధ్యలో నీది పెత్తనం ఏమిటో?బోడి పెత్తనం! ఒక వేళ ఆ కుర్రాడు ప్రేమిస్తాడేమో— ప్రేమించనీయకూడదూ?' అని నొచ్చుకుంది.

* * *

ఎవరూ ప్రేమించకుండానే విశాల పెళ్ళి ఆంజనేయులుతో జరిగిపోయింది. 'రమణమ్మ కష్టాలు గట్టెక్కాయి, విశాల దేవైనా అదృష్టవంతురాలు' అన్నా కంతా.

వాళ్ళలా అంటున్నప్పుడు వింటున్న వాళ్ళంతా-"కాదు మరి? ఏ పూట కా పూటకి వెదుక్కోవలసిన పిల్లకి నెలకి నికరంగా నూటపనెభై రూపాయలు చేతిలో పడే ఆదరువు దొరికిందంటే అదృష్టమే! అందునా కానీ సంపాదన లేని వాళ్ళుకూడా వేలకి వేలు గుమ్మ రించమనే ఈ రోజుల్లో" అన్నారు.

మొత్తానికి విశాల అదృష్టవంతురాలని ఆ ఊరంతా ఏకగ్రీవంగా తీర్మానించింది. అంత మెజారిటీతో నెగ్గిన తీర్మానాన్ని వీటో చేసేందుకు విశాల అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షురాలు కాదు మరి!

ఏ మాట కా మాట చెప్పుకోవాలి. పాపం! ఆంజనేయులు నిజంగా బుద్ధిమంతుడే! అంటే ఉదయాన్నే లేచి, లంగోటీ బిగించి మార్య నమస్కారాలు చేసి మల్లీగ తేట తాగుతా డని అర్థం కాదు. ఇంకేం తాగకపోయినా, పొద్దున్నే కాఫీతాగుతాడు. పత్రికలు చదువుతాడు. ఆత్మగౌరవి తల్లి వలె, భార్యను ధర్మపత్ని వలె చూసుకుంటాడు. ఆ తల్లిని ఇంటి పనులు కూడ నియమించి భార్యతో సినిమాలుకూడా చూస్తాడు.

అయితే, సినిమా హాలు వరకు విశాలకు విభిన్న గణాలు ముందు నడిచిన ఆంజనేయులు సినిమా హాలు వద్ద భార్య కొరకై నిరీక్షించి, 'ఆ వ్యవహారములో తాను కొని ఉంచిన వేల టిక్కెట్టు వాయువు కరము అందుంచి, తన చేతి యందున్న బెంచీ టిక్కెట్టుతో పురుషుల ప్రవేశద్వారము వైపు నడుచును.'

సినిమాలో రిక్షా తొక్కే హీరో, హీరోయిన్‌తో కలిసి పక్క పక్కని మెత్తని సీటు పైన్లో కూర్చుని సినిమా చూసే, సినిమా అయిపోయాక హీరోయిన్ కి 'టాటా' చెప్పి టాక్సీల్ని, స్కూటర్లనీ 'ఓవర్ టేక్' చేసుకుంటూ రిక్షాలో వెడుతూంటే—

'పీ! పీ! చివరికి రిక్షా వాళ్ళ పాట చేశాము కాము' అని ఇదలు పోయేది విశాల.

భార్య చిన్న చిన్న ముద్దు ముచ్చటు తీర్చడంలో పాపం, ఆంజనేయులు శ్రద్ధ వహించ లేదనడానికి వీల్లేదు. ప్రతి శుక్రవారం పూలు తెచ్చేవాడు. అయితే, ఆ తెచ్చిన పూలు ముద్దుగా, స్వయంగా భార్య సిగలో అలంకరించకుండా మూడేళ్ళ పాప చేతి కిచ్చి, "ఈ పాట్లం అమ్మ కిచ్చి, సగం పూలు అమ్మవారి పూజకి తీసి ఉంచి మిగతావి పెట్టుకో మను" అని పంపినందుకు మాత్రం విశాల దుఃఖించేది.

ఈ దుఃఖా లన్నిటికీ కారణం ఆంజనేయులు తనని ప్రేమించకుండా పెళ్ళి చేసుకోవ డమేనని గాఢంగా నమ్మింది విశాల.

* * *

పదహారేళ్ళ విశాల ముప్పయ్యేళు దేళ్ళ దయ్యాక కాని చిన్నప్పుడు తన తల్లి చెప్పిన నీతికి అర్థం బోధ పడలేదు. తల్లి అందరితో ఎందుకు మంచిగా ఉండేదో, ఆంజనేయులు ఊళ్ళో అందరికీ నౌకరులా ఎందుకు ఒదిగి ఒదిగి ఉండేవాడో, తన అందం ఎందుకు తనని అందలం ఎక్కించలేక పోయిందో—అన్నీ అర్థం అయ్యాయి విశాలకి.

ఆ అర్థం కావడం అయినా అంత సులువుగా కాలేదు.

కాలేజీ కెళ్ళిన కూతురు సుప్రియ ఓ రోజు సాయంత్రం ఇంటికి కొంచెం దూరంలో ఆగిన ఓ స్కూటర్ మీది నించి దిగి లోపలికి వచ్చిన రోజున అర్థం కాలేదు.

గుళ్ళో పురాణానికి వెళ్ళిన విశాలకి ఎదురుగా ఉన్న సినిమా హాల్లోంచి ఆ కుర్రాడూ, సుప్రియా ఒకళ్ళ మీద ఒకళ్ళు వాలిపోతున్నట్లు గా నడుస్తూ బయటికొస్తూంటే. . . ఊహుం! అర